


మృతుని కుటుంబానికి బీమా అందజేత


బీమా అందజేస్తున్న సతీష్

ప్రజాశక్తి - ఉప్పలగుప్తం

విలసవిల్లి పంచాయతి గోకనవిల్లిలో మృతి చెందిన వ్యక్తి కుటుంబానికి ఆదివారం సర్పంచ్ సలాది ఊర్మిళాదేవి ఆధ్వర్యంలో వైఎస్ఆర్ బీమా పథకాన్ని అందజేశారు.గ్రామానికి చెందిన జొన్నాడ రామకృష్ణ అనారోగ్యంతో మృతి చెందగా అతని సోదరి దుర్గాభవానికి బీమా మొత్తం రూ.లక్ష కాగా తక్షణ సాయం గా రూ.10 వేలు నగదును వైసిపి గ్రామ కమిటి అధ్యక్షుడు సలాది సతీష్ అందజేశారు. కార్యక్రమంలో వెల్ఫేర్ అసిస్టెంట్ లావణ్య, వాలంటీర్ చేట్ల సోమేశ్వరి, నేదునూరి సతీష్,వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

ఆశల ఊసుల... బాలోత్సవం...

- చిన్నారుల భవితకు ఉత్సవం ప్రేరణ
- ఉరిమే ఉత్సాహంతో పయనం
- 150 పాఠశాలల నుంచి 10వేల మంది హాజరు
- 60 విభాగాల్లో పోటీలు నిర్వాహణ

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం ప్రతినిధి

ఆట పాటలతో మెప్పించారు... విద్యా, వైజ్ఞానిక ప్రదర్శనలతో ఔరా..! అనిపించారు. నాట్యమయూరాల్లా నర్తించారు... పాటల్లో మాకు మేటి ఎవరు? నాటకాల్లో మాకన్నా సాటి ఎవరు? అని చాటిచెప్పారు... భవిత మాదే భారత్ మాదే అంటూ ఆసల ఊసులతో ఉరిమే ఉత్సాహంతో వచ్చే యేడు కలుద్దాం..అంటూ బాలోత్సవానికి వీడ్కోలు పలికారు. సృజన్మాకతకు సరైన వేదిక బాలోత్సవం అని రుజువు చేశారు..

చారిత్రక, సాంస్కృతిక రాజధాని రాజమహేంద్రవరం నగరంలోని ఎస్కెవిటి డిగ్రీ కళాశాలలో రెండు రోజులుగా జరిగిన 'గోదావరి బాలోత్సవం' మొదటి పిల్లల పండుగ ఆదివారంతో ముగిసింది. రెండు రోజులుగా కళాశాల ప్రాంగణం బాలల కేరింతలతో మారుమోగింది. చివరి రోజుకు కోలాహలంగా...ఉత్సాహపూరిత వాతావరణంలో బాలోత్సవం ముగిసింది. ముగింపు వేడుకలు గోదావరి బాలోత్సవం ఆహ్వాన కమిటీ ప్రధాన కార్యదర్శి పిఎస్ఎన్.రాజు అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా బహుమతుల ప్రధానోత్సవ సభను నిర్వహించారు. ముఖ్యఅతిథిగా పిడిఎఫ్ ఎంఎల్సి షేక్ సాబ్జీ మాట్లాడారు. బాలల స్వేచ్ఛను హరించొద్దు అని పిల్లల తల్లిదండ్రులకు సూచించారు. వారికి నచ్చినవిధంగా నడుచుకునేలా ప్రోత్సహించాలన్నారు. బాలల్లో అత్యుత్తమైన ప్రతిభ ఉంటుందని, ఆ ప్రతిభను వెలికితీయడం ద్వారా వివిధ రంగాల్లో నిష్టాతులుగా ఎదుగుతారని తెలిపారు. ప్రస్తుతం విద్యావ్యవస్థ అభివృద్ధికి దోహదపడట్లేదన్నారు. బట్టీ చదువులు సమాజానికి చేటు అన్నారు. అభివృద్ధి వైపు వెళ్లే విద్యను ప్రోత్సహించేందుకు అందరూ ముందుకు రావాలన్నారు. బాలల సృజనాత్మకతను వెలికి తీసే ఈ బాలోత్సవాల్లో మరింతగా భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ప్రముఖ న్యాయవాదులు మద్దూరి శివసుబ్బారావు, ముప్పాళ్ళ సుబ్బారావు, అర్బన్ డిఐ దిలీప్‌కుమార్ మాట్లడుతూ బాలల్లో దాగివున్న నైపుణ్యాలను వెలికితీయడం ద్వారానే మంచి సమాజం ఏర్పడుతుందన్నారు. గోదావరి బాలోత్సవంలో ఉత్సాహంగా పాల్గొన్న బాలలను అభినందించారు.

రెట్టించిన ఉత్సాహంతో నిర్వహిస్తాం

రెండు రోజులపాటు నిర్వహించిన గోదావరి బాలోత్సవం ఎంతో స్పూర్తిని ఇచ్చిందని, ఈ స్పూర్తితో వచ్చే ఏడాది రెట్టించిన ఉత్సాహంతో గోదావరి బాలోత్సవాన్ని నిర్వహిస్తామని ఆహ్వాన సంఘం ప్రధాన కార్యదర్శి పిఎస్ఎన్ రాజు, గోదావరి బాలోత్సవం కార్యదర్శి పి.తులసి వెల్లడించారు. గోదావరి బాలోత్సవం విజయవంతం వెనుక ఎందరో కృషి ఉందని, వారందరికీ కృతజ్ఞతలు తెలిపారు. ఆర్థికంగా సహకరించిన దాతలకు వారు ధన్యవాదాలు తెలిపారు. రెండు రోజులపాటు జరిగిన గోదావరి బాలోత్సవంలో నగరంలోని వివిధ కళాశాలల నుంచి వాలంటీర్లుగా వచ్చి సేవలందించిన విద్యార్థులకు గోదావరి బాలోత్సవం ఆహ్వాన కమిటీ తరుపున అభినందనలు తెలిపింది.


ముగింపు సభలో పాల్గొన్న విద్యార్థులు, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు


నృత్య కళాకారులతో న్యాయనిర్ణేతలు


విద్యార్థినుల నాట్య ప్రదర్శన

ఏర్పాట్లు బాగున్నాయి



మా పాప రూపిక క్లాసికల్ డ్యాన్స్ పోటీల్లో పాల్గొంది. కొంతకాలంగా శిక్షణ తీసుకుంటుది. స్కూలు టీచర్ల ద్వారా గోదావరి బాలోత్సవ్ గురించి తెలుసుకున్నాం. ఏర్పాట్లు బాగున్నాయి. వేలాది మంది విద్యార్థులు హాజరైనప్పటికీ ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా జాగ్రత్తలు తీసుకున్నారు. నిర్వహకులకు అభినందనలు.

-పి.సుభాషిణి

చాలా ఆనందంగా ఉంది



ఉపాధ్యాయులు, తల్లిదండ్రుల ప్రోత్సహంతో క్లాసికల్ డ్యాన్స్ పోటీల్లో పాల్గొన్నాను. జిల్లాలోని వివిధ పాఠాలల నుంచి అనేక మంది విద్యార్థులు ఇక్కడ ప్రదర్శనను ఇచ్చారు. పోటీలలో పాల్గొనటంతో పాటు కొత్త విషయాలు తెలుసుకున్నాను. ఇటువంటి కార్యక్రమాలు తరచూ నిర్వహిస్తే చాలా ఉపయోగంగా ఉంటుంది. ఈ పోటీలలో పాల్గొని ప్రదర్శన ఇచ్చినందుకు చాలా ఆనందంగా ఉంది.

- కె. భార్గవి. పదో తరగతి విద్యార్థి

ప్రతిభను వెలికితీసేందుకు దోహదం




నేటి విద్యా విధానం మార్కులు, ర్యాంకులకే పరిమితం అవుతుంది. గోదావరి బాలోత్సవం పేరుతో చిన్నారుల పండుగ నిర్వహిస్తున్నారని ఉపాధ్యాయుల ద్వారా తెలుసుకున్నాను. ఈ పోటీల్లో మా పాప లిఖిత ఏకపాత్రాభినయం చేసింది. చిన్నారుల్లో ప్రతిభను వెలికితీసేందుకు ఇటువంటి కార్యక్రమాలు చాలా అవసరం. ఇటువంటి కార్యక్రమం చేపట్టిన నిర్వహకులకు అభినందనలు.

- ఎవి.నర్సింహారావు, వేమగిరి


బృందగానం

60 విభాగాల్లో పోటీలు

రెండు రోజులపాటు కల్చరల్, అకడమిక్ విభాగాల్లో నిర్వహించిన 60 పోటీల్లో రాజమహేంద్రవరం అర్బన్, రూరల్, కడియం మండలాలకు చెందిన 150 ప్రభుత్వ, ప్రైయివేటు విద్యా సంస్థల నుంచి సుమారు 10 వేల మంది వరకూ విద్యార్థులు పాల్గొన్నారు. కల్చరల్ విభాగంలో సీనియర్స్‌కు జానపద నత్యం(బందం), క్లాసికల్ డ్యాన్స్(సోలో), లఘునాటిక(బృందం), ఏకపాత్రాభినయం, ఫ్యాన్సీ డ్రెస్ కాంపిటేషన్, విచిత్ర వేషధారణ(సోలో), దేశభక్తి, అభ్యుదయ గీతాలాపన(బందం), జానపద గీతాలాపన(బందం), కోలాటం(బృందం) పోటీలను నిర్వహించారు. అకడమిక్ విభాగంలో జూనియర్స్, సబ్ జూనియర్స్, సీనియర్స్ విభాగాల్లో కార్టూన్ గీయడం, మెమొరీ టెస్ట్, దినపత్రికా పఠనం, స్పెల్ బి ఇంగ్లీషు, క్విజ్, వ్యక్తృత్వం తెలుగు, వ్యక్తృత్వం ఇంగ్లీషు, కథ చెప్పడం(తెలుగు), తెలుగులో మాట్లాడటం, పద్యం, భావం(తెలుగు), మట్టితో బొమ్మలు చేయడం, మ్యాప్ పాయింటింగ్, బెస్ట్ ఫ్రం వేస్ట్, కథా విశ్లేషణ, అంతర్జాలంలో అన్వేషణ, కవితా రచర, వార్త రచన(తెలుగు) వంటి పోటీల్లో బాలలు ఉత్సాహంగా పాల్గొన్నారు. వారిలో దాగివున్న నైపుణ్యతను, సృజనాత్మకతను బయటపెట్టారు. రెండు రోజుల పోటీల్లో పాల్గొని విజేతలుగా నిలిచిన బాలలకు ముఖ్య అతిథులు ఎమ్మెల్సీ షేక్ సాబ్జి, నున్న తిరుమలరావు, డాక్టర్ గన్ని భాస్కరరావు, ఎస్ఎస్ఆర్ జగన్నాథరావు, నున్న నాగేశ్వరరావు, ప్రముఖ న్యాయవాదులు మద్దూరి శివసుబ్బారావు, ముప్పాళ్ళ సుబ్బారావు, అర్బన్ ఎడ్యుకేషనల్ అధికారి దిలీప్‌కుమార్, సీనియర్ జర్నలిస్టు వివిఎస్ కష్ణకుమార్, తలారి వాసు, అఖిల భారత నర్సరీ సంఘం నేత పల్లా సుబ్రహ్మణ్యం, టి.క్రాంతికిరణ్, గుబ్బల రాంబాబు, సప్పా దుర్గాప్రసాద్, పి.సతీష్, పి.ఆనంద్, ఎ.షరీఫ్, తదితరుల చేతుల మీదుగా బహుమతులను ప్రదానం చేశారు. న్యాయనిర్ణేతలుగా వ్యవహరించిన వారిని జ్ఞాపికలను అందించారు.


ఇశ్రాయిల్‌ను సన్మానిస్తున్న 'జగ్జీవన్ రామ్'సభ్యులు

బొమ్మి ఇజ్రాయిల్‌కు సన్మానం

ప్రజాశక్తి- అమలాపురం(అల్లవరం)

గోడిలో వైసిపి ఎంఎల్సి అభ్యర్థి బొమ్మి ఇజ్రాయిల్‌ను జగ్జీవన్‌రామ్ వెల్ఫేర్ సొసైటీ కమిటీ సభ్యులు ఆదివారం సన్మానించారు. 75 ఏళ్ల రాజకీయ చరిత్రలో, రాజకీయ ప్రాధాన్యత లేని మాదిగలకు ఎంఎల్సి ఇచ్చి గౌరవించడంపై సిఎం జగన్‌కు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో సొసైటీ ఛైర్మన్ మోకాటి నాగేశ్వరావు, వైస్ ప్రెసిడెంట్ కాప నాగభూషణం, సెక్రటరీ చేట్ల సత్య నారాయణ, డైరెక్టర్లు తొత్తరమూడి ప్రభాకర రావు, కాప చందర రావు, కొడ మంచిలి సాయికుమార్, మంద వెంకటేశ్వర రావు, ఉందుర్తి సత్యనారాయణ, పెదపూడి ఏడు కొండలు, నేదునూరి రాజబాబు పాల్గొన్నారు.

నేడు స్పందన కార్యక్రమం

ప్రజాశక్తి -మామిడికుదురు

మండలం రెవెన్యూ కార్యాలయం నందు ప్రతి సోమవారం స్పందన కార్యక్రమాన్ని నిర్వహించాలని కలెక్టర్ ఉత్తర్వులు జారీ చేసినట్లు ఎంపిడిఒ కారుపల్లి వెంకటేశ్వరరావు ఆదివారం తెలిపారు. మండల స్థాయి అధికారులంతా వీడియో కాన్ఫరెన్స్‌లో అందుబాటులో ఉండాలని ఉత్తర్వులలో పేర్కొన్నారు.

కార్టూ'నిజం'


అసమర్థుని పనిగట్టే రోబో కూడా కనిపిస్తే బాగుంటుందేమో సార్..!!

వైసిపి హయాంలో అరాచక పాలన

ప్రజాశక్తి -అయినవిల్లి

రాష్ట్రంలో వైసిపి అరాచక పాలన సాగిస్తోందని టిడిపి పార్లమెంట్ నియోజకవర్గ ఇన్చార్జ్ గంటి హరీష్ మాధూర్ బాలయోగి, పార్టీ అసెంబ్లీ కో కన్వీనర్ నామన రాంబాబు విమర్శించారు. వెలువలపల్లి చింతల లంక గ్రామాలలో ఇదేం కర్మ మన రాష్ట్రానికి కార్యక్రమం టిడిపి ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించారు.

ఈ సందర్భంగా వారిద్దరు మాట్లాడుతూ రాష్ట్రంలో సంక్షేమ పథకాల పేరు వినపడని పరిస్థితి ఏర్పడిందని అన్నారు. ముందు గ్రామంలోని అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు అనంతరం ఇంటింటికి తిరిగి ప్రజలు వారు ఎదుర్కొంటున్న ఇబ్బందులను గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా పి.గన్నవరం అసెంబ్లీ నియోజకవర్గ లీగల్ సెల్ అధ్యక్షునిగా నియమితులైన బడుగు భాస్కర్ జోగేష్ ను హరీష్ మాధూర్, నామన రాంబాబు, వక్కలంక బుల్లియ్య, చిన్నం బాల విజయరావు, నేదునూరి వీర్రాజు, సత్తి బాబు రాజు తదితరులు సత్కరించారు. ఈ కార్యక్రమాల్లో రాష్ట్ర హెచ్ఆర్‌డి సభ్యుడు నేదునూరి వీర్రాజు, విభిన్న ప్రతిభావంతుల రాష్ట్ర కార్యవర్గ కార్య నిర్వాహక దర్శి కల్లేపల్లి సుబ్బరాజు, జిల్లా కోశాధికారి సత్తిబాబు రాజు రాష్ట్ర కార్యదర్శి మద్దాల సుబ్బారావు మండల పార్టీ అధ్యక్షుడు చిట్టూరి శ్రీనివాస్ ఎస్సి సెల్ అధ్యక్షుడు మోర్త సత్తిబాబు అందే సత్య నారాయణ, నిల్లా సూరిబాబు,చల్లా శ్రీను, పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.


ఇదేం కర్మ మన రాష్ట్రానికి కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు

పేదల ఉన్నతికి సిఎం కృషి

- ఎమ్ఎల్ఎ చిర్ల జగ్గిరెడ్డి
- జిల్లా ఎస్‌సి సెల్ ఛైర్మన్ శ్రీధర్ కు సత్కారం

ప్రజాశక్తి-రావులపాలెం

సిఎం జగన్ పేదల అభ్యున్నతికి నిరంతరం కృషి చేస్తున్నారని ప్రభుత్వ విప్, కొత్తపేట శాసనసభ్యులు చిర్ల జగ్గిరెడ్డి అన్నారు. డాక్టర్ బిఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా వైసిపి ఎస్‌సి సెల్ అధ్యక్షుడిగా నియమితులైన కప్పల శ్రీధర్ ముందుగా ఆత్రేయపురం, ఆలమూరు, కొత్తపేట, రావులపాలెం మండలాలు నుంచి అభిమానులు, ఆత్రేయపురం మండల కన్వీనర్ కనుమూరి శ్రీనివాస్ రాజు ఆధ్వర్యం లో భారీ ఎత్తున రావులపాలెం పార్టీ ఆఫీస్ వద్దకు చేరుకున్నారు. అక్కడ నుండి ర్యాలీగా బయలుదేరి గోపాలపురంలో ఎమ్ఎల్ఎ చిర్ల స్వగృహం వద్దకు చేరుకున్నారు. అనంతరం జగ్గిరెడ్డిని భారీ గజమాలతో సన్మానించారు. తదుపరి ఎమ్ఎల్ఎ జగ్గిరెడ్డి దుశ్శాలువాతో శ్రీధర్ ను సన్మానిం చారు. అనంతరం అక్కడ నుంచి స్థానిక సోమ సుందర్ రెడ్డి నగర్ కొత్తకాలనీ వద్ద అభిమానులు, కుటుంబ సభ్యులు ఏర్పాటు చేసిన అభినందన సభ కు హాజరయ్యారు. కార్యక్రమంలో ఆత్రేయపురం మం డల అధ్యక్షురాలు కుండా అన్నపూర్ణ, మార్కెట్ కమిటీ మాజీ ఛైర్మన్ రామరాజు, ఆలమూరు ఎంపిపి తోరాటి లక్ష్మణరావు, రావులపాలెం జెడ్‌పిటిసి సభ్యుడు కుడు పూడి శ్రీనివాస్, కొత్తపేట జెడ్‌పిటిసి సభ్యుడు ప్రవీణ్ గుడపాటి, ఆత్రేయపురం జెడ్‌పిటిసి సభ్యుడు బోనం సాయిబాబా, జవ్వాది రవిబాబు,లాయర్ కృష్ణా రెడ్డి, గొలుగులూరి ముని రెడ్డి తదితరులు పాల్గొన్నారు.


శ్రీధర్‌ను అభినందిస్తున్న ఎమ్ఎల్ఎ చిర్ల జగ్గిరెడ్డి

వంతెన నిర్మించారు.. అప్రోచ్ మరిచారు

ప్రజాశక్తి-మండపేట

తాపేశ్వరం గ్రామ శివారు పేకేటిపాకలలో పిల్ల కాలవపై నిర్మించిన వంతెనకు ఇరువైపులా అప్రోచ్ రోడ్డు వేయలేదు. దీంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. రాత్రి సమయాల్లో ఎత్తు తెలియకపోవడంతో జారిపడుతున్నామని పలువురు వాహనదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు తక్షణ చర్యలు చేపట్టాలని వారు కోరుతున్నారు.



వంతెనకు ఇరువైపులా లేని అప్రోచ్ రోడ్డు

ఉద్యోగ భద్రత కల్పించాలని వినతి

- మంత్రి విశ్వరూప్‌ను కలిసిన ఎపి పంచాయతీరాజ్ ఇంజనీరింగ్‌శాఖ సిబ్బంది

ప్రజాశక్తి-అమలాపురం రూరల్

మాకు ఉద్యోగ భద్రత కల్పించాలని ఎపి పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ శాఖ సిబ్బంది పేర్కొన్నారు. ఈ మేరకు శనివారం వారు రాష్ట్ర రోడ్డు రవాణా శాఖా మంత్రి పినిపే విశ్వరూప్ కు మంత్రి క్యాంప్ కార్యాలయంలో వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎపి పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ శాఖలో టెక్నికల్ అసిస్టెంట్లు, కంప్యూటర్ ఆపరేటర్లుగా సుమారు 731 మంది 13 సంవత్సరాలుగా పనిచేస్తున్నట్లు తెలిపారు. ఇందులో సగం మంది 30 నుంచి40 సంవత్సరాల మధ్య వయస్సు వారేనని, అందరూ ఈ ఉద్యోగం మీదే ఆధారపడి జీవిస్తున్నారని అన్నారు. అయితే సచివాలయ వ్యవస్థ ఏర్పడుతున్న సమయంలో తమను కూడా దానిలో విలీనం చేయాలని కొంతమంది కోర్టును ఆశ్రయించిన సంగతిని గుర్తు చేశారు. వారి జీతాలకు బడ్జెట్ ప్రొవిజన్ లో నిధులు కేటాయించకుండా సుమారు 8 నెలల నుంచి పెండింగ్ పెట్టినప్పటికీ వారి విధులు వారు నిర్వహిస్తున్నారని అన్నారు. పంచాయతీ రాజ్ గ్రామీణ రోడ్డు నిర్మాణం, సచివాలయం భవన నిర్మాణం,ఇతర భవన నిర్మాణం, నాడు-నేడు, గడపగడపకు మన ప్రభుత్వం పనులలోను ఫార్మెట్స్, రిపోర్టు, గ్రామీణ అభివృద్ధికి ఉపయోగపడుతున్నట్లు తెలిపారు. కాబట్టి జీతాలు ఎప్పుడు ఇచ్చిన తీసు కోవడానికి తాము సిద్ధంగా ఉన్నామని తెలియజేశారు. తమకు ఉద్యోగ భద్రత కల్పించి వారిని వారి కుటుంబ సభ్యులను ఆదుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు.


మంత్రికి విశ్వరూప్‌కు వినతిపత్రం అందజేస్తున్న దృశ్యం

మహిళ వైద్యానికి రూ.20 వేల సాయం

ప్రజాశక్తి-కొత్తపేట

వైద్యం కోసం మహిళకు శెట్టిబలిజ యువత రూ.20 వేల సాయం ఆదివారం అందజేశారు. వివరాలు ఇవి.. గంటి పల్లిపాలెంకు చెందిన అంబటి విజయసాగర్ తన తల్లి అంబటి మాణిక్యంకు నాలుగు నెలల క్రితం కాళ్ల కింద సిరల్లో రక్త ప్రసరణ ఆగిపోయింది. భీమవరం ఓ ప్రయివేటు ఆస్పత్రిలో సుమారుగా రూ.5 లక్షలు ఖర్చు పెట్టి ఏంజియోప్లాస్టి చేయించారు. అది విజయవంతం కాకపోవడం వల్ల పరిస్థితి విషమించడంతో కాలు తొలగించారు. ప్రస్తుతం తీసేసిన కాలు గాయం పూర్తిగా తగ్గకముందే మళ్లీ కుడికాలుకి రక్తప్రసరణ ఆగిపోయిందని వెంటనే మళ్లీ ఈ రెండో కాలుకి ఏంజియోప్లాస్టి చేయాలంటే రూ.2లక్షలు పైనే ఖర్చు అవుతుందని చేయించకపోతే కాలు తీసేవేయాలని డాక్టర్లు తెలిపారు. విషయం తెలుసుకున్న కొత్తపేట మండల యువ శెట్టిబలిజ సంఘం వారు బాధితురాలి ఆరోగ్య పరిస్థితిని, కుటుంబ ఆర్థిక పరిస్థితిని చూసి చలించిపోయి ఆమె వైద్య చికిత్స నిమిత్తం రూ.20 వేల సాయం అందించారు. దాతలు ముందుకొచ్చి ఆ తల్లికి శస్త్ర చికిత్స నిమిత్తం ఆర్థిక సహాయం అందించాలని శెట్టి బలిజ సంఘ సభ్యులు కోరారు. కార్యక్రమంలో సంఘ అధ్యక్షుడు బొక్కా ప్రసాద్, గౌరవ సలహాదారు కొప్పిశెట్టి వాసు, ఖండ్రిగ ఉప సర్పంచ్ కడలి పార్థసారథి, వాసంశెట్టి శ్రీనివాస్, కూడిపుడి గణపతి, సానబోయిన సురేష్,కముజు శ్రీను,రాయుడు కార్తిక్, కేతా సతీష్, దంగేటి నాని, యనమదల వెంకట రమణ తదితరులు పాల్గొన్నారు.


సాయం అందజేస్తున్న శెట్టిబలిజ సంఘం

'పింఛన్ల పంపిణీపై వైసిపి పెత్తనం'

ప్రజాశక్తి-రాజోలు

ప్రభుత్వ పింఛన్ల పంపిణీలో వైసిపి కార్యకర్తల పెత్తనమేమిటని టిడిపి వాణిజ్య విభాగం రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి బోళ్ల వెంకటరమణ ప్రశ్నించారు. ఆదివారం రాజోల్లో ఆయన విలేకర్లతో మాట్లాడారు. మార్చి 1 నుంచి సామాజిక పింఛన్లను వైసిపి కార్యకర్తల కనుసన్నల్లో పంపిణీ చేయాలని సిఎం జగన్ ఒక ప్రణాళిక రూపొందించారన్నారు. ప్రజల డబ్బు వారికి పంపిణీ చేసేటప్పుడు పార్టీ గృహ సారథులు, సచివాలయ కన్వీనర్ల పెత్తనం ఏంటని ప్రభుత్వాన్ని నిలదీశారు. ఎమ్ఎల్ఎలు, ప్రజా ప్రతినిధులు పార్టీ పేరుతో నేరుగా ప్రజల్లోకి వెళ్లేందుకు భయపడుతున్నారన్నారు. పింఛన్ల పంపిణీలో పార్టీ గృహ సారథులు, సచివాలయ కన్వీనర్లు పెత్తనం చేస్తే టిడిపి తరపున అడ్డుకుంటామన్నారు.


క్రీడా సామగ్రిని అందజేస్తున్న పూర్వ విద్యార్థులు

క్రీడా సామగ్రి బహూకరణ

ప్రజాశక్తి -మామిడికుదురు

మొగలికుదురు హైస్కూల్లో ఆదివారం 1966-1971 పూర్వ విద్యార్థుల సమ్మేళనం జరిగింది. కాశిన వీరభద్రానంద చిన్నికృష్ణ రూ.10 వేలతో క్రీడా సామగ్రిని కొనుగోలు చేసి హెచ్ఎం టిఎస్‌కెడి.ప్రసాద్ రావుకి అందజేశారు. విద్యా కమిటీ ఛైర్మన్ కొల్లాబత్తుల మధు హాసన్, పిఇటి పి.పాపన్న, ఉపాధ్యాయులు శ్రీపాద వెంకటేశ్వర్లు, సుబ్బరాజు తదితరులు పాల్గొన్నారు.


తరగతులను ప్రారంభిస్తున్న దృశ్యం

విలువిద్యలో శిక్షణ

ప్రజాశక్తి-రావులపాలెం

రావులపాలెంలో మదర్ థెరిసా స్పోర్ట్స్, గేమ్స్ అండ్ సెల్ఫ్ డిఫెన్స్ అకాడమీ ఫౌండర్ టి.అబ్బులు ఆధ్వర్యంలో ఆదివారం నూతనంగా ఏర్పాటుచేసిన ఇండియన్ ఒలింపిక్ గేమ్ ఇండియన్ బౌ ఆర్చరీ శిక్షణ తరగతిని స్థానిక ఎస్ఐ వెంకటరమణ, ఉప సర్పంచ్ గొలుగూరి మునిరెడ్డి, సిఆర్‌సి జనరల్ సెక్రెటరీ కర్రి అశోక్ రెడ్డి ప్రారంభించారు. ముఖ్య అతిథులుగా ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా అర్చరి అసోసియేషన్ ప్రెసిడెంట్ జెఎన్ఎస్ గోపాలకష్ణ, విజయ ఆర్థోపెడిక్ ఆస్పత్రి ఎండి డాక్టర్ కర్రి వీర్రెడ్డి, అపర్ణ హోమ్ నీడ్స్ అధినేత ఎస్.చిన్న బాబు, తాడి సత్య రెడ్డి, ఎలక్ట్రానికల్ బైక్ షోరూం ఎండి తాడి శ్రీరామచంద్ర రెడ్డి, ఫిజియోథెరపి డాక్టర్ పలివెల సౌజన్య విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు. కార్యక్రమానికి ఆర్గనైజర్లుగా మార్షల్ ఆర్ట్స్ మాస్టర్ టి. వెంకటలక్ష్మి, బాక్సింగ్ కోచ్ టిఎల్ఎస్. కిరణ్, కె.సత్తిబాబు ఎం.దుర్గా రావు, ఎస్. పవన్, ఎం.శివ. దుర్గాప్రసాద్‌లు వ్యవహరించారు.


సమావేశంలో పాల్గొన్న అధ్యక్షులు తదితరులు

దేవాంగ సంక్షేమ సంఘం సమావేశం

ప్రజాశక్తి-అమలాపురం రూరల్

బండారులంకలో కోనసీమ దేవాంగ సంక్షేమ సంఘం కార్యవర్గ సమావేశం సంఘ అధ్యక్షుడు వూటుకూరి సుబ్రమణ్య స్వామి అధ్యక్షతన ఆదివారం నిర్వహించారు. సమావేశానికి గ్రామాల దేవాంగ ప్రతినిధులు హాజరయ్యారు. సంఘ ప్రధానకార్యదర్శి పుత్సల వరదరాజు భవిష్యత్ లో పేద సంఘీయుల విద్య, వైద్య, ఆకస్మిక ప్రమాద సహాయ కార్యక్రమాల గురించి చర్చించి సభ్యుల ఆమోదం పొందారు. ఆర్థిక వనరులను అభివృద్ధి చేసి సంఘీయుల సంక్షేమం కోసం కషిచేస్తానని ఈ సందర్భంగా అధ్యక్షుడు సుబ్రహ్మణ్య స్వామి మాట్లాడారు. కార్యక్రమంలో దైవపు నందయ్య, నల్లా సత్యానందం, కారుపర్తి గిరిజాపతి, చింతా శంకరమూర్తి, పిచ్చిక శ్యామ్, బళ్ల వెంకటేశ్వరరావు, గుంటు ఫణిప్రసాద్, కార్టూనిస్ట్ మాడా రాము,అంకం పెదరాజు తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి
www.prajasakti.com

పాడి రైతుల సంక్షేమానికి కృషి

పశుసంవర్ధక శాఖ జెడి ప్రకాశరావు



ముఖా-ముఖి

ప్రజాశక్తి- కాకినాడ ప్రతినిధి

జిల్లాలో పశు సంపదను అభివృద్ధి చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం కషి చేస్తోందని, జిల్లాలో పాడి రైతుల సంక్షేమానికి కృషి చేస్తున్నామని, రైతు భరోసా కేంద్రాల ద్వారా పశు వైద్య సేవలు అందిస్తున్నామని పశు సంవర్ధక శాఖ జాయింట్ డైరెక్టర్ ఎస్.సూర్యప్రకాశరావు ప్రజాశక్తికి తెలిపారు. పశువులకు బీమా, వ్యాధుల నివారణ, సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తత, ప్రభుత్వం అమలు చేస్తున్న కార్యక్రమాలను ఆయన వివరించారు.

పాడి రైతుల సంక్షేమానికి ఎటువంటి చర్యలు తీసుకుంటున్నారు.?

పాడి రైతుల సంక్షేమానికి ప్రభుత్వం విశేష కషి చేస్తోంది. ఇప్పటికే గ్రామాల్లోని పశువైద్య సహాయకులను నియమించడంతో వారు రైతులకు పలు సూచనలు, సలహాలు ఇస్తున్నారు. ఇప్పటివరకూ మూగజీవాలు అనారోగ్యానికి గురైతే రైతులు అందుబాటులో ఉన్న పశు వైద్య సిబ్బందిని సంప్రదించి మందులు వేసేవారు. దీంతో కొన్ని పశువులు కోలుకునేవి. మరికొన్ని గుర్తు తెలియని వ్యాధితో చనిపోయేవి.

పశువుల ఆరోగ్యానికి ఎటువంటి భరోసా కల్పిస్తున్నారు.?

పశువుకు సంక్రమించిన వ్యాధి ఏమిటో కచ్చితంగా తెలిసేది కాదు. వ్యాధి నిర్ధారణ ప్రయోగశాల (లేబొరేటరీ) అందుబాటులో లేకపోవడంతో పశువులు చనిపోయి రైతులు నష్టపోయేవారు. లేబరటరీలు ఉంటే పశువులను కాపాడవచ్చని గ్రహించిన సిఎం జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం ప్రతి నియోజకవర్గానికి పశువ్యాధి నిర్ధారణ ప్రయోగశాల ఏర్పాటుకు చర్యలు చేపట్టింది. తద్వారా మూగజీవాల ఆరోగ్యానికి భరోసా కల్పిస్తోంది.

జిల్లా కేంద్రంలో ల్యాబ్ ఎంతవరకు పనిచేస్తుంది..?

రెండేళ్ల క్రితం వరకూ జిల్లా కేంద్రంలో రీజినల్ ల్యాబ్ మాత్రమే ఉండేది. ఇతర పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో పశువులు అనారోగ్యానికి గురైతే సమీపంలోని పశు వైద్యశాలల సిబ్బంది వైద్యం చేస్తున్నారు. కింది పశువైద్యశాలల్లో ప్రయోగశాలలు లేకపోవడంతో పశువులకు ఏ వ్యాధి సోకిందో కచ్చితంగా తెలియడం లేదు. వ్యాధి తీవ్రమైన నిర్ధారణకు జిల్లా కేంద్రంలోని ల్యాబ్‌కు రక్త నమూనాలు పంపిస్తున్నారు. ఆ రిపోర్టులు వచ్చేసరికి వ్యాధి తీవ్రమై పశువులు మరణిస్తున్నాయి. దీంతో పాడి రైతులు ఆర్థికంగా నష్టపోతున్నారు. ఈ పరిస్థితులను దష్టిలో పెట్టుకుని రాష్ట్ర ప్రభుత్వం ప్రతి నియోజకవర్గానికి ఒక వెటర్నల్ లేబొరేటరీని అందుబాటులోకి తీసుకువస్తోంది.

ఎన్ని ల్యాబ్‌లు అందుబాటులోకి వస్తున్నాయి.?

జిల్లాలో 7 నియోజకవర్గాలు ఉండగా జిల్లా కేంద్రంలో రీజినల్ ల్యాబ్ ఉన్నందున ఆ నియోజకవర్గం మినహా మిగిలిన 6 చోట్ల పశువుల వ్యాధి నిర్ధారణ ప్రయోగశాలలు ఏర్పాటు అవుతున్నాయి. కాకినాడ రూరల్ నియోజకవర్గం పరిధిలో కరప, పిఠాపురం, పెద్దాపురం నియోజకవర్గాల్లోని వెటర్నరీ అసిస్టెంట్ డైరెక్టర్ పరిధిలో గల ఏరియాలకు వైద్యశాలలో ఈ ల్యాబులను ఏర్పాటు చేయనున్నాం.

అన్ని పరీక్షలు ఒకే చోట నిర్వహిస్తారా.?

ఈ ప్రయోగశాలల్లో అనారోగ్యానికి గురైన పశువులకు అన్ని రకాలు పరీక్షలు చేస్తారు. ఆ ఫలితాలు వెంటనే రావడం వల్ల సత్వరమే అవసరమైన వైద్యాన్ని అందిస్తారు. ప్రతి కేంద్రానికి ఒక ల్యాబ్ టెక్నీషియన్, ల్యాబ్ అటెండర్‌ను నియమించారు. ఇప్పటికే ల్యాబ్ టెక్నీషియన్లు పని చేస్తున్నారు. ఈ ల్యాబ్‌లకు భవనాలను ఎపి పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ ద్వారా చేపట్టారు.

పశు వధను నిరోధించేందుకు తీసుకుంటున్న చర్యలు ఏమిటి.?

జిల్లాలో పశు విక్రయాలు, పశువుల వధ అంశాలపై ప్రభుత్వం 2014లో ప్రివెన్సెస్ ఆఫ్ క్రుయాలిటీ టు ఏనిమల్స్ రూల్స్ అనే చట్టాన్ని విడుదల చేసింది. ఈ చట్టం ప్రకారం పశు విక్రయాలను, వధలను నిరోధిస్తాం. 2014లో అప్పటి కలెక్టర్ నీతూ కుమారి హయాంలో కమిటీ ఏర్పడింది. జిల్లా కమిటీలో కలెక్టర్ చైర్మన్‌గా పోలీసు, ట్రాన్స్‌పోర్టు, రెవెన్యూ, పశు సంవర్ధక శాఖ, ఒక ఎన్‌జిఒ, జంతు ప్రేమికులు కమిటీలో సభ్యులుగా ఉంటారు. ఎక్కడైనా పశు వధ జరిగినట్లు సమాచారం వస్తే ఈ కమిటీ చర్యలు తీసుకుంటుంది.

నేరాలు ఘోరాలు

పురుగు మందు తాగిన వ్యక్తి మృతి

ప్రజాశక్తి-చాగల్లు

చాగల్లు మండలం మల్లవరం గ్రామానికి చెందిన మల్లెపూడి సత్తిబాబు (30) శనివారం రాత్రి 9 గంటలకు పురుగుమందు తాగి మతి చెందినట్లు భార్య కష్ణవేణి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్ఐ సిహెచ్‌వి.రమేష్ తెలిపారు. సత్తిబాబుకు మద్యం అలవాటు ఉందని, ఆయనకు ఆరోగ్యం పాడవడంతో పాటు భార్యకు కూడా అనారోగ్యంగా ఉండడంతో మనస్తాపం చెంది పురుగుమందు తాగి మృతి చెందినట్టు తెలుస్తోంది.

గుర్తుతెలీని వ్యక్తి ఆత్మహత్య

ప్రజాశక్తి-సామర్లకోట రూరల్

జి.మేడపాడు రైల్వే స్టేషన్ సమీపంలో గుర్తు తెలియని వ్యక్తి రైలు క్రింద తలపెట్టి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. 24న అర్ధరాత్రి దాటాక మేడపాడు రైల్వే స్టేషన్ సమీపంలో రైల్వే ట్రాకుపై గుర్తుతెలియని వ్యక్తి రైల్వే ట్రాక్‌పై తలపెట్టి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. కాకినాడ ఆర్‌పిఎఫ్ ఎస్ఐ ఎన్.రవికుమార్ సంఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించారు. మృతుని ఆచూకీ తెలిసిన వారు 9440702328 నెంబర్‌లో సంప్రదించాలని సూచించారు.

రోడ్డు ప్రమాదంలో ఇద్దరికి గాయాలు

ప్రజాశక్తి - తాళ్లరేవు

మండలంలోని పోలేకుర్రు జార్జిపేట వై.జంక్షన్ వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇద్దరు యువకులకు తీవ్రగాయాలయ్యాయి. స్థానికులు తెలిపిన వివరాల మేరకు కోరంగి పంచాయతీ బొడ్డు చినవెంకటాయపాలెం గ్రామానికి చెందిన కర్రి మధు, గాడిమొగ పంచాయతీ, లక్ష్మీపతిపురం గ్రామానికి చెందిన తేలి చిన అచ్చయ్య ఈ ప్రమాదంలో తీవ్రంగా గాయపడ్డారు. స్థానికులు హుటాహుటిన వారిని తాళ్లరేవు పిహెచ్‌సికి తరలించగా మెరుగైన వైద్యం కోసం కాకినాడ జిజిహెచ్‌కు తరలించారు.



ప్రమాద వివరాలు తెలుసుకుంటున్న ఎంపీ

వేగం వల్లే ప్రమాదాలు

ప్రజాశక్తి-రాజమహేంద్రవరం

జాతీయ రహదారిపై వేగవంతమైన ప్రయాణం చాలా ప్రమాదకరమని, అవగాహన లేకుండా డ్రైవ్ చేయడం వల్ల ప్రాణాలపైకి తెచ్చుకుంటున్నారని ఎంపీ మార్గాని భరత్ రామ్ ఆందోళన వ్యక్తం చేశారు. ఆదివారం దేవరపల్లి మండలం యర్నగూడెం జాతీయ రహదారి 16పై ఘోర రోడ్డు ప్రమాదం చోటు చేసుకుంది. యర్నగూడెం జాతీయ రహదారి 16 తాడిపూడి కాలువ వంతెన వద్ద చిన్నాయగూడెం గ్రామానికి చెందిన ముగ్గురు వ్యక్తులు కుటుంబ తగాదాల నేపథ్యంలో దేవరపల్లి పోలీసు స్టేషను వద్దకు మోటార్ సైకిల్‌పై రాంగ్ రూట్లో వెళ్తూ ఎదురుగా వస్తున్న వాహనాన్ని ఢీకొట్టిన సంఘటనలో ఒకరు మరణించడగా ఇద్దరు తీవ్రంగా గాయపడ్డారు. సంఘటనా స్థలానికి చేరుకున్న రాజమండ్రి ఎంపీ భరత్, గోపాలపురం ఎంఎల్‌ఎ తలారి వెంకట్రావు పరిస్థితిని సమీక్షించారు. హైవే ప్రాంతంలో నిరంతరం ప్రమాదాలు జరుగుతున్నాయని స్థానికులు తెలపడంతో హైవే ఉన్నతాధికారులతో మాట్లాడి తగు చర్యలు తీసుకోవలసిందిగా ఎంపీ భరత్ సూచించారు. హైవే రోడ్డుపై రక్షణ చర్యలకు సంబంధించి త్వరలోనే జిల్లా కలెక్టర్‌తో తన అధ్యక్షతన సమావేశం నిర్వహిస్తామని ఎంపీ చెప్పారు. వైన్ షాపు ఉండటం వల్ల, హైవే రోడ్డు కొత్తగా వేయడంతో ప్రయాణికులు కన్ఫ్యూజన్‌తో తరచూ ప్రమాదాలు అవుతున్నాయన్నారు. అలాగే హైవే ప్రధాన సెంటర్లు, గ్రామాల వద్ద తప్పనిసరిగా సర్వీసు రోడ్లను నిర్మించవలసిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఈ విషయమై పార్లమెంటులో ప్రస్తావించడమే కాకుండా సంబంధిత కేంద్రప్రభుత్వ హైవే అధికారులు, కేంద్ర మంత్రితో చర్చిస్తానని ఎంపీ భరత్ తెలిపారు.

పాలన మారితేనే రాష్ట్రాభివృద్ధి

ప్రజాశక్తి-రాజమహేంద్రవరం

పాలన మారితేనే రాష్ట్రాభివృద్ధి సాధ్యమని టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి ఆదిరెడ్డి శ్రీనివాస్ (వాసు) పేర్కొన్నారు. స్థానిక 35వ డివిజన్‌లో టిడిపి నాయకులు కరగాని వేణు ఆధ్వర్యంలో నగర టిడిపి అధ్యక్షులు రెడ్డి మణేశ్వరావు పర్యవేక్షణలో ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ జగన్ ముఖ్యమంత్రి అయిన తరువాత అభివద్ధి పరంగా రాష్ట్రం, సంక్షేమపరంగా ప్రజలు సంక్షోభం ఎదుర్కొంటున్నారన్నారు. వైసిపి ప్రభుత్వంపై రాష్ట్ర వ్యాప్తంగా ప్రజా వ్యతిరేకత రోజురోజుకూ పెరిగిపోతోందని, 2024 ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ విజయం ఖాయమన్నారు. ఈ మూడున్నరేళ్లలో జగన్ ప్రభుత్వం తీసుకున్న ప్రతి నిర్ణయంపై రాష్ట్రంలో అన్ని వర్గాల ప్రజానీకం తీవ్ర ఆగ్రహావేశాలు వ్యక్తం చేస్తున్నారన్నారు. తెలుగుదేశం పార్టీ మళ్లీ అధికారంలోకి వస్తేనే రాష్ట్రాభివద్ధి సాధ్యమన్నారు. పార్టీ రాష్ట్ర కార్యదర్శి కాశి నవీన్ కుమార్ మాట్లాడుతూ మూడున్నరేళ్ల జగన్‌మోహన్‌రెడ్డి పాలనతో రాష్ట్రం సర్వనాశనం అయ్యిందన్నారు. టిడిపి హయాంలో అనేక సంక్షేమ పథకాలు అమలు చేసి అన్ని వర్గాల ప్రజలకు బాసటగా నిలిచినట్టు చెప్పారు. ఈ కార్యక్రమంలో యాళ్ల ప్రదీప్, బంగారు నాగేశ్వరరావు, ఈతలపాటి రవి, సలాది ఆనంద్, కొమ్మ రమేష్, కిలపర్తి నాగభూషణం, గొర్రిపాటి ప్రతాప్, బషీర్, కేవీ శ్రీనివాస్, తాళ్ల నాని, అనిశెట్టి నాగరాజు, కర్రి శ్రీను, ఆనంద్, కర్ణం లక్ష్మీనాయుడు, బాషా, అధిక సంఖ్యలో మహిళలు, యువకులు పాల్గొన్నారు.

అథ్లెటిక్స్ విజేత నాగబాబుకు అభినందన

ప్రజాశక్తి-రాజమహేంద్రవరం

జాతీయ మాస్టర్స్ అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్‌లో మూడు పతకాలు సాధించిన యతం నాగబాబును ఎంపీ మార్గాని భరత్‌రామ్, ఎంఎల్‌ఎ జక్కంపూడి రాజా అభినందించారు. ఆదివారం రాజమహేంద్రవరంలో ఎంపీ, ఎంఎల్‌ఎలను నాగబాబు తాను గెలుపొందిన పతకాల వివరాలు తెలియచేశారు. కాకినాడ జిల్లా వైద్య ఆరోగ్య శాఖ కార్యాలయంలో



రక్తదాతలను అభినందిస్తున్న ఎస్‌పి

సామాజిక బాధ్యతగా రక్తదానం

ప్రజాశక్తి-కాకినాడ

కాకినాడ గాంధీ నగర్‌లో ఆదివారం రెడ్‌క్రాస్ కార్యాలయంలో నిర్వహించిన రక్తదాన శిబిరంలో వి లవ్ యూ ఫౌండేషన్ వారు 82 యూనిట్ల రక్తాన్ని దానం చేశారు. ఈ సందర్భంగా ఎస్‌పి పి.శ్రీనివాస్ మాట్లాడుతూ తలసీమియా బాధితులకు, ఆపదలో ఉన్న వారికి కోవిడ్ సమయంలో సైతం ఎటువంటి కొరత లేకుండా రక్తాన్ని అందిస్తూ రెడ్‌క్రాస్ చేస్తున్న సేవలను కొనియాడారు. రెడ్‌క్రాస్ సంస్థలో రక్త దాన శిబిరం నిర్వహించడానికి ముందుకు వచ్చినందుకు వియ్ లవ్ యు ఫౌండేషన్‌కు అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా సంస్థ చైర్మన్ వైడి.రామారావు మాట్లాడుతూ వియ్ లవ్ యు ఫౌండేషన్ అధ్యక్షురాలు జంగిల్ జా స్ఫూర్తితో తలసీమియా బాధితుల కోసం ఫౌండేషన్ మేనేజర్ విజయ్ కుమార్ సారధ్యంలో రక్తదాన శిబిరం ఏర్పాటు చేసినట్టు చెప్పారు. 82 మంది రక్త దానం చేయడం పట్ల హర్షం వ్యక్తం చేసి రక్త దాతలను అభినందించారు. ఈ కార్యక్రమంలో మాజీ మేయర్ సుంకర శివ ప్రసన్న, కుడా చైర్మన్ చంద్రకళా దీప్తి, హెల్తాఫీసర్ పృథ్వీచరణ్, రామ్‌జి, డాక్టర్ పి.దుర్గరాజు పాల్గొన్నారు.

సత్యనారాయణ, పద్మావతికి సత్కారం

ప్రజాశక్తి-కాకినాడ రూరల్

డాక్టర్ సత్యనారాయణ, డాక్టర్ పద్మావతికి పురస్కారాలు లభించడం అభినందనీయమని ఎంఎల్‌ఎ కురసాల కన్నబాబు పేర్కొన్నారు. స్థానిక క్యాంప్ కార్యాలయంలో కురసాల కన్నబాబు ఆధ్వర్యంలో కాకినాడ ఐడిఎ అధ్యక్షులుగా చేసి రాష్ట్ర జాతీయ స్థాయిలో ఉత్తమ పురస్కారం అందుకున్న డాక్టర్ అడ్డాల సత్యనారాయణ, డాక్టర్ పద్మావతిని ఆదివారం ఘనంగా సత్కరించారు. ఈ పురస్కారాలు పొందిన ఇద్దరూ అభినందనీయులని, వరుసగా రెండు సంవత్సరాలు ఈ పురస్కారం రావడంతో కాకినాడకు మంచి గుర్తింపు లభించినట్టయ్యిందన్నారు. అడ్డాల చేసిన సేవలకు మరొక జాతీయ అవార్డు రావడం సంతోషకరమైన విషయమని అన్నారు. ఈ కార్యక్రమంలో కురసాల సత్యనారాయణ పాల్గొన్నారు.



అభినందిస్తున్న ఎంఎల్‌ఎ కన్నబాబు



నివాళి అర్పిస్తున్న నాయకులు

తొలి భారత వైద్యురాలు ఆనంద్‌బాయ్

ప్రజాశక్తి-కాకినాడ రూరల్

ఆనందభాయ్ జోసి పాశ్చాత్య వైద్యంలో పట్టా పొందిన తొలి భారతీయ వైద్యురాలని పిఎంపి వైద్యులు కుమార్ యాదవ్ పేర్కొన్నారు. సర్పవరం జంక్షన్‌లో బోట్ క్లబ్ వాకర్స్ సంఘం ఆధ్వర్యంలో ఆదివారం డాక్టర్ ఆనందభాయ్ జోషి వర్ధంతి సందర్భంగా ఆమెకు ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సనాతన కుటుంబంలో జన్మించిన ఆనందభాయ్ జోషి సరైన వైద్య సదుపాయాల్లేక వారం రోజుల్లోనే తను కన్న బిడ్డ మరణించడంతో వైద్యురాలు కావడానికి ప్రేరణ కలిగిందన్నారు. 16 ఏళ్లకే ఆమె వైద్యురాలిగా పట్టా పొందారని అన్నారు. నాటు పద్ధతిలో ప్రసవించే విధానంపై మహిళలను ఎంతో చైతన్యవంతం చేశారని అన్నారు. ఈ కార్యక్రమంలో అడబాల రత్నప్రసాద్, రేలంగి బాపిరాజు, డాక్టర్ శిరీష, చంద్రరావు, బుద్ధరాజు సత్యనారాయణ రాజు, సత్యనారాయణ పాల్గొన్నారు.



ఎంపిటిసిని పరామర్శిస్తున్న దొరబాబు

సూర్యకుమారికి దొరబాబు పరామర్శ

ప్రజాశక్తి - పెద్దాపురం

అనారోగ్యంతో చికిత్స పొందుతున్న కట్టమూరు ఎంపిటిసి నల్లల సూర్యకుమారిని ఆదివారం హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ దవులూరి దొరబాబు పరామర్శించారు. ఈ కార్యక్రమంలో జెడ్‌పిటిసి గవరసాన సూరిబాబు, మున్సిపల్ వైస్ చైర్మన్ నెక్కంటి సాయిప్రసాద్, ఆగ్రో డైరెక్టర్ సయ్యద్ జానీ, ఆవాల లక్ష్మీనారాయణ, వినుకొండ వీర విష్ణు చక్రం పాల్గొన్నారు.

పుస్తక పఠనంపై ఆసక్తి పెరగాలి

ప్రజాశక్తి - కాకినాడ కార్పొరేషన్

కాకినాడ వివేకానంద పార్కులోని గాంధీనగర్ శాఖా గ్రంథాలయంలో ఆదివారం పాఠశాల విద్యార్థులతో చదవడం మాకిష్టం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు పుస్తక పఠనం వలన కలిగే ప్రయోజనాలను వివరించారు. వారితో అక్బర్ బీర్బల్ కథలు, జాతక కథలు, వేమన శతకం, బొమ్మల రామాయణం, అరేబియన్ నైట్స్ తదితర కథలను లైబ్రేరియన్ శ్రీనివాసరావు విద్యార్థులకు వివరించారు. ఈ సందర్భంగా లైబ్రేరియన్ మాట్లాడుతూ గ్రంథాలయంలో ప్రతి ఆదివారం నిర్వహించే చదవడం మాకిష్టం కార్యక్రమంలో విద్యార్థులకు కథలు చదవడంలో పోటీలు నిర్వహించి వారికి బహుమతులు ఇచ్చి ఆసక్తిని పెంపొందిస్తామని చెప్పారు.

ఐలాండ్‌ను సందర్శించిన ఎంఎల్‌ఎ గొల్లపల్లి

ప్రజాశక్తి - యానాం



ఐలాండ్-5ను పరిశీలిస్తున్న ఎమ్ఎల్ఎ

యానాం గౌతమీ గోదావరి నది ఐలాండ్ నెంబరు-5లో రూ.5 కోట్ల పర్యాటక శాఖ నిధులతో చేసిన వివిధ నిర్మాణాలు ఇటీవలి వరదలకు కొట్టుకుపోయిన నేపథ్యంలో ఆదివారం వాటిని పరిశీలించేందుకు ఎంఎల్‌ఎ గొల్లపల్లి శ్రీనివాస్ అశోక్ వెళ్లారు. తీరా అక్కడ జరుగుతున్న అసాంఘిక కార్యకలాపాలను చూసి విస్తుపోయారు. ఈ సందర్భంగా రూ.లక్షల మేర సింగం అనే జూదం ఆడుతున్న సుమారు 35 మందిని జూదగాళ్లంతా పరారయ్యారు. అనంతరం ఎస్ఐ నూకరాజుకు ఎంఎల్‌ఎ అశోక్ ఫోన్ ద్వారా తెలపడంతో ఆయన ఐలాండ్‌కు వచ్చారు. మూడు నెలల నుంచి ఇక్కడ జూదం ఆడుతున్నారని, స్థానిక బోట్లలో ఆటగాళ్లను తరలిస్తున్నారని తేలింది. ఈ సందర్భంగా ఎంఎల్‌ఎ అశోక్ మాట్లాడుతూ ఐలాండ్-5లో రూ.5 కోట్లతో వివిధ నిర్మాణాలు చేస్తే ఇక్కడ లక్షలాది రూపాయిల మేర జరుగుతున్న జూదాలపై చర్యలు తీసుకోవాలన్నారు.

పోలీసుల ఫ్రెండ్లీ క్రికెట్ మ్యాచ్

ప్రజాశక్తి - యానాం



మ్యాచ్‌ను తిలకిస్తున్న ప్రముఖులు

కేంద్రపాలిత ప్రాంతమైన యానాంలో సిఐ గూటం శివ గణేష్ ఈనెల 28న ఉద్యోగ విరమణ చేస్తున్న సందర్భంగా ఆదివారం పోలీసుల ఫ్రెండ్లీ క్రికెట్ మ్యాచ్ నిర్వహించారు. ఈ మ్యాచ్‌లో విజేతలకు, రన్నర్లకు ప్రాంతీయ పరిపాలన అధికారి ఆర్.మునిస్వామి ముఖ్యఅతిథిగా పాల్గొని బహుమతులు ప్రదానం చేశారు. సిఐ గూటం శివ గణేష్ పోలీస్ శాఖలో 40 ఏళ్ల పాటు సేవలు అందించారు. 1983లో హోమ్ గార్డ్ స్థాయి నుంచి ఎస్ఐ, సిఐ, ఇన్‌ఛార్జి ఎస్‌పిగా పని చేశారు. ఆయన మంగళవారం ఉద్యోగ విరమణ చేయనున్న సందర్భంగా స్థానిక పోలీస్ కాంప్లెక్స్‌లో సత్కార సభను నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు చంద్రశేఖర్ తెలిపారు. కార్యక్రమంలో ఎస్ఐ కట్టా సుబ్బరాజు, పోలీసులు పాల్గొన్నారు.

మల్లాడిని కలిసిన ఎంఎల్‌సి అభ్యర్థి గురువులు

ప్రజాశక్తి -యానాం



ప్రముఖులతో మల్లాడి

టిటిడి పాలకమండలి సభ్యుడు, పుదుచ్చేరి ప్రత్యేక ప్రతినిధి మల్లాడి కృష్ణారావు, ఎంపీ పిల్లి సుభాష్ చంద్రబోస్‌ను విశాఖ వైసిపి ఎంఎల్‌సి అభ్యర్థి కోలా గురువులు ఆదివారం మల్లాడి స్వగృహంలో కలిశారు. ఎంఎల్‌ఎ కోటాలో తన ఎంఎల్‌సి అభ్యర్థిత్వాన్ని బలపరిచినందుకు మల్లాడి కృష్ణారావు, పిల్లి సుభాష్ చంద్రబోస్‌కు కృతజ్ఞతలు తెలపారు. కృష్ణారావు మాట్లాడుతూ వైయస్ రాజశేఖర్ రెడ్డి తరువాత ఆయన తనయుడు సిఎం వైఎస్.జగన్ బిసిలకు అత్యున్నత ప్రాధాన్యత కల్పించారని కొనియాడారు. అనంతరం కోలా గురువులును మల్లాడి కృష్ణారావు, సుభాష్ చంద్రబోస్ సత్కరించారు. ఈ కార్యక్రమంలో విశ్వనాథపల్లి నాగ సుందరం, బచ్చర త్రిమూర్తులు, సరగడం త్రిమూర్తులు, పరవాడ హరి, కె.జగ్గబాబు తదితరులు పాల్గొన్నారు.

కె.జంక్షన్‌కు చేరిన వెంకన్న రథం

ప్రజాశక్తి - యానాం



వెంకన్న రథం వద్ద మునిస్వామి

భూ సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి వారి కళ్యాణ మహోత్సవాల్లో భాగంగా స్వామి రథాన్ని ఆదివారం కె.జంక్షన్‌కు తరలించారు. ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహించే రథోత్సవానికి సంబంధించి స్వామి వారి ఉత్సవాలకు సిద్ధంగా ఉంచారు. ముం దుగా న్యూ బస్టాండ్‌లోని స్వామివారి రథానికి యానాం ప్రాంతీయ పరిపాలన అధికారి ఆర్.మునిస్వామి పూజలు చేశారు. పిల్లారాయ వీధి మీదుగా ప్రధాన ఆలయం వద్ద ఉన్న కె.జంక్షన్‌కు చేర్చారు.

వైసిపిని దళితులే గద్దె దింపుతారు

ప్రజాశక్తి-అమలాపురం రూరల్

వైసిపి ప్రభుత్వాన్ని దళితులే గద్దె దింపుతారని పలువురు టిడిపి ఎస్‌సి సెల్ నాయకులు అన్నారు. అమలాపురం టిడిపి కార్యాలయం లో ఆ పార్టీ పట్టణ ఎస్‌సి సెల్ అధ్యక్షులు కుంచె వెంకన్నబాబు అధ్యక్షతన ఆదివారం సమావేశం నిర్వహించారు. ఎస్‌సి సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు పొలమూరి ధర్మపాల్, రాష్ట్ర కార్యదర్శి బత్తుల సాయి ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. పలువురు మాట్లాడుతూ టిడిపి అధికారం లో ఉండగా ఎస్‌సిల అభివృద్ధి కోసం 27 పథకాలు అప్పటి సిఎం చంద్రబాబు ప్రవేశ పెట్టారన్నారు. ఆ పథకాలను ఎత్తేసిన ఘనత వైసిపికే దక్కుతుందని విమర్శించారు. కార్యక్రమంలో టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి బడుగు సత్యనారాయణ, మండల ప్రధాన కార్యదర్శి మంద గద్దయ్య, మండల ఎస్‌సి సెల్ అధ్యక్షులు నామాడి తారక్, టిడిపి బూ త్ కన్వీనర్ ముత్తాబత్తుల రమణ, ఎల్ టిడిపి కార్యదర్శి కాట్రూ శ్రీను తదితరులు పాల్గొన్నారు.

వీరభద్ర స్వామి సంబరం

ప్రజాశక్త - మామిడికుదురు

బి.దొడ్డవరం పినిశెట్టి వారి వీధిలో ఆదివారం బాల వీరభద్ర స్వామి సంబరం వైభవంగా నిర్వహించారు. వైనతేయ నది స్నానం అనంతరం అన్న సమారాధన, రాత్రి శూలాల సంబరం, వంటివి నిర్వహించారని నిర్వాహక కమిటీ పినిశెట్టి వెంకట స్వామి బ్రదర్స్ తెలిపారు.

రోడ్డు ప్రమాదంలో ఇద్దరు దుర్మరణం

మరొకరికి గాయాలు

ప్రజాశక్తి-అయినవిల్లి

యన్.పెదయన్ పెదపాలెంలో బైక్‌పై వెళుతూ కారును తప్పించబోయిన ముగ్గురు యువకులు ఎదురుగా వస్తున్న లారీని ఢీ కొన్నారు. ఆదివారం జరిగిన ఈ ఘటనలో ఇద్దరు అక్కడికక్కడే మృతి చెందారు. మరొ కరికి గాయాలయ్యాయి. మృతులు ఒకరు కొత్తపేట మం డలం కండ్రిగ గ్రామానికి చెందిన యన్.నాగేంద్ర. కాగా మరొకరు అంబాజీపేట మండలం ముక్కామల గ్రా మాని కి చెందిన యన్.రాజేష్. వీరు అమలాపురం శ్రీ చైతన్య ఎడ్యుకేషన్ ఇనిస్టిట్యూట్ విద్యార్థులుగా తెలియ వచ్చింది మృతులను పంచనామా కొరకు అమలా పురం ఏరియా ఆస్పత్రికి తరలించి కేసునమోదు చేసి దర్యాపు చేస్తున్నట్లు ఎస్ఐ యస్.నాగేశ్వరరావు తెలిపారు.

కండ్రిగలో విషాదం

కొత్తపేట మండల పరిధిలోని కండ్రిక శివారు అల్లపల్లి వారి పాలెం గ్రామానికి చెందిన అల్లపల్లి నాగేంద్ర ఈ ప్రమాదంలో మృతి చెందాడు. అల్లపల్లి నారాయణ, అనంతలక్ష్మి దంపతులకు ఒక కూతురు, కుమారుడు ఉన్నారు. ఒక్కడే కొడుకు కావడంతో తల్లిదండ్రులు నాగేంద్రని గారాబంగా పెంచారు. అల్లారుముద్దుగా పెంచి పెద్ద చేసిన కన్న కొడుకు దూరమవడంతో ఆ తల్లి గుండెలు అవిసేలా రోదిస్తోంది. ఒక్కసారిగా విధి వక్రించి కొడుకుని కోల్పోవడంతో నాగేంద్ర తండ్రి అల్లపల్లి నారాయణరావు కన్నీరు మున్నీరుగా విలపిస్తున్నారు. తాను చిన్న కిరాణా వ్యాపారం చేస్తూ ఉంటానని, కష్టపడి కొడుకుని చదివిస్తున్నానని అన్నాడు. బాగా చదువుకుని ప్రయోజకుడు అవుతాడని అనుకుంటే అనంత లోకాలకు వెళ్లిపోయాడన్నారు.



ఘటనా స్థలంలో మృతి చెందిన విద్యార్థులు

ముక్కామల్లో..

అంబాజీపేట అమలాపురంలోని శ్రీ చైతన్య ఎడ్యుకేషన్ ఇనిస్టిట్యూట్ కు చెందిన విద్యార్థులు ప్రాక్టికల్ కోసం వెళ్లి తిరిగి ఇంటికి వెళ్లుతుండగా ఈ ప్రమాదం జరిగింది. ముక్కా మలకు చెందిన నందెపు రాజేష్ ఈ ఘటనలో మృతి చెందాడు. అతని తల్లి తండ్రి ఒక అక్క ఉన్నారు. ఇటీవల కాలంలో ముక్కామల అద్దెకు వెళ్లారు. తండ్రి పాత ఇనుము కొనుక్కునే వ్యాపారం చేస్తుంటారు. గాయాలతో బయటపడిన రాకుర్తివారి పాలెంకు చెందిన కోటిపల్లి మోహన వీర వెంకట సాయి కృష్ణ అమలాపు రంలోని ఓ ప్రైవేటు హాస్పటల్ లో చేర్పించి ప్రాథమిక చికిత్స అనంతరం ఇంటికి పంపించేశారు.



కండ్రికలో నాగేంద్ర నివాసం(ఇన్‌సెట్)లో నాగేంద్ర(ఫైల్)



ముక్కామల్లో రాజేష్ నివాసం



రాజేష్ (ఫైల్)